ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తేనే ఉన్నతి



అవంతి కళాశాల జాతీయ సెమినార్‌లో మాట్లాడుతున్న సీసీఎంబీ డైరెక్టర్ మోహన్‌రావు



అవంతి కళాశాల విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్

సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ మోహన్‌రావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ ఎం.మోహన్‌రావు అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవంతి డిగ్రీ, పీజీ, ఫార్మసీ కాలేజీల ఆధ్వర్యంలో బయో అధ్యయన్ 2కే24 పేరిట జాతీయ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమన్నారు. ఇప్పుడు ప్రపంచం అంతా సైన్స్ వైపే మొగ్గు చూపుతోందని, సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ప్రభాశంకర్, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ ఎ.రాజేందర్, డాక్టర్ సయ్యద్, ఎస్‌వైహెచ్ ఖాద్రీ, డాక్టర్ రాంజీ పర్వేలా, కళాశాల డైరెక్టర్ జయప్రద తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాది హక్కుల కోసం వీసీకే పోరు

డాక్టర్ తిరుమావళవన్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాజ్యాంగరక్షణ, దక్షిణ భారతదేశ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని విముక్తి చిరుతల కచ్చి(వీసీకే) పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తోల్ తిరుమావళవన్ అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీసీకే పార్టీ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ తిరుమావళవన్ మాట్లాడుతూ గత శతాబ్దకాలంగా నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల్లో ముంచిందని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికైన ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చివేయడం, భయభ్రాంతులకు గురిచేసి లొంగదీసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు, నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీలతో అరెస్టు చేయించి జైళ్లలో



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ తోల్ తిరుమావళవన్

పెట్టడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోందన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో తమ పార్టీ పోటీ చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ దేవేందర్, ఎం.ఆంజనేయులు, తెలంగాణ శ్యామ్, దానబోయిన రవి, వెంకటేశ్‌యాదవ్, పద్మజ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి ఓట్లడిగే నైతికహక్కు లేదు'



మాట్లాడుతున్న మోత రోహిత్ తదితరులు

నల్లకుంట: తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోని ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు రాష్ట్ర ప్రజల ఓట్లడిగే నైతిక హక్కు లేదని గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ అన్నారు. గురువారం నల్లకుంట టీఆర్టీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోహిత్ మాట్లాడారు. గత ఐదేళ్లలో కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని నియోజక వర్గ ప్రజలను కోరారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులి జగన్, నారాయణ స్వామి, నేతలు గరిగంటి రమేష్, లక్ష్మణ్ యాదవ్, అఫ్సర్ యూనిస్, రామ్మోహన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వారికి మంచి గుర్తింపు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నైషదం సత్యనారాయణమూర్తి గురువారం అంజన్‌కుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ధోరణి నచ్చకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అంజన్‌కుమార్ యాద్‌ను కలిసిన నైషదం సత్యనారాయణమూర్తి

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నేత సుదేశ్



సుదేష్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న అంజన్‌కుమార్, నాగేందర్, అనిల్‌కుమార్

ముషీరాబాద్: ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు, భావనారుషి సొసైటీ వైస్ చైర్మన్ అతినగరం సుదేష్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్ సుదేష్, అతని అనుచరులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుదేష్‌తోపాటు కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకుల్లో కందకట్ల వెంకటేష్, కోడి వెంకటేష్, చిప్ప జగదీష్, సిలివేరు నారాయణమూర్తి, అతినగరం సాయిరామ్, ఎ.శ్రీనివాస్, మాతంగి రాజేశ్వర్, శంకర్, రాజేష్, జే.బలరాంరాజ్, కావలి మధుకర్, ప్రవీణ్‌కుమార్, నరేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం అనిల్‌కుమార్‌యాదవ్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

దండకారణ్యంలో సైనికదాడిని ఆపాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో మావోయిస్టులపై సైనికదాడిని వెంటనే ఆపాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విప్లవ రచయితల సంఘం రూపొందించిన 'దేశం కార్పొరేట్లకు' పుస్తకాన్ని ప్రొఫెసర్ సమున్నత, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆవిష్కరించారు. అరసవిల్లి క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబటి నాగయ్య, ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దండకారణ్యంలో నుంచి ఆదివాసీలను వెళ్లగొట్టి ఆ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్ పేరిట సైనికదాడి చేపట్టిందని, ఇందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 290 సైనిక, పోలీసు క్యాంపులను ఏర్పాటు చేసిందన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరపత్రాలు పంచుతూ.. ఓట్లు అడుగుతూ..

ముషీరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ జాతీయ కార్యదర్శి బిజ్జి శత్రు అన్నారు. గురువారం దానం నాగేందర్‌కు మద్దతుగా ముషీరాబాద్ డివిజన్‌లోని గంగపుత్ర కాలనీ, 44 బస్టాప్ వీధి, పార్సిగుట్టగ్గ ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, శ్రీను, రాజ్‌కుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో కాంగ్రెస్ అంతంతే..!

- నియోజకవర్గంలో కనబడని జోష్
- ప్రతి డివిజన్‌లోనూ నేతల మధ్య గ్రూపు రాజకీయాలే..

అంబర్‌పేట: అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, ఆధి పత్య పోరు పెరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజం పడ్డ గ్రూపు రాజకీయాలు తాజాగా పార్లమెంటు ఎన్నికలు వచ్చేసరికి మరింత బలపడ్డాయనే చెప్పవచ్చు. నియోజకవర్గంలో ఇదివరకు పెద్దగా కార్యక్రమాలు చేపట్టని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలంతా క్రియాశీలకంగా మారారు. దీంతో నేతల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రతి అంతర్గత సమావేశంలో నేతల మధ్య విభేదాలు, వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా దానం నాగేందర్ నామినేషన్ వేసిన సందర్భంగా తమకు సరైన సమాచారం ఇవ్వలేదంటూ ఓ మైనార్టీ నేత మాజీ ఎంపీ వి.హనుమంతరావు నివాసం ముందు ధర్నా చేశారు.



కొరవడిన సఖ్యత

నియోజకవర్గంలో పాత, కొత్త నేతల మధ్య పొసగడం లేదు. మాజీ కార్పొరేటర్ పులి జగన్, మహ్మద్ యాసిన్ అసెంబ్లీ ఎన్నికల ముందే పార్టీలో చేరారు. వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరుతోపాటు పాత నేతలతో సత్సంబంధాలు నెలకొనలేదు. గోల్నాకకు చెందిన కాంగ్రెస్ నేతలు బీఆర్‌ఎస్‌లోకి వెళ్లి ఇటీవల తిరిగి సొంతగూటికి చేరడంతో లుకలుకలు మొదలయ్యాయి. కాచిగూడ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్, డివిజన్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్యపోరు నడుస్తోంది. నల్లకుంటలో మాజీ కార్పొరేటర్, ఇతర నేతల మధ్య సఖ్యత కొరవడింది.

సమన్వయం సాధ్యమేనా....

నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం సాధించడం కత్తిమీద సామే. నియోజకవర్గంలో కాంగ్రెస్‌క పెద్దదిక్కుగా ఉన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్‌రెడ్డిలు నేతల మధ్య ఏ మేరకు సమన్వయం సాధిస్తారో వేచి చూడాల్సిందే. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఇతర పార్టీలతో పోలిస్తే పెద్దగా ప్రభావం చూపడం లేదు. ఒకటీ అరా కార్యక్రమాలు మినహా ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు పెద్దగా లేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అధికార పార్టీ అయి ఉండి ప్రచారంలో వెనుకబడి ఉండటం గమనార్హం.

బీఆర్‌ఎస్‌లో బీజేపీ నేతల చేరిక



దీపల్ పబారి కి బీఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

కాచిగూడ: బీజేపీ పార్టీ బర్కత్‌పురకు చెందిన దీపల్ పబారి(గుజరాత్) తన అనుచరులతో కలిసి గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. దీపల్ పబారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు ఎస్.శ్రీశైలం, ఎస్.శాంతి, ఎర్ర భీష్మదేవ్, ఓంప్రకాష్, బాబ్జీ, సదానంద్, బబ్లూసింగ్, మహేష్, మహేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కమిటీ సభ్యుడిగా కట్టెల సుభాష్



దానం నాగేందర్‌ను అభినందిస్తున్న కట్టెల సుభాష్

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్‌కు రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ మద్దతు ప్రకటించింది. నాగేందర్‌ను గెలిపించేందుకు మహాసభ ఆధ్వర్యంలో ప్రచార కమిటీని మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు నియమించారు. ప్రచార కమిటీ సభ్యుడిగా మహాసభ ప్రత్యేక ఆహ్వానితుడు, టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్‌ను నియమించారు. ఈ సందర్భంగా నాగేందర్‌ను సుభాష్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

తెలంగాణ ఉద్యమకారుడు గురుచరణ్‌సింగ్ మృతి



గురుచరణ్‌సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ముషీరాబాద్: తొలి, మలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ముఖ్య అనుచరుడు సర్దార్ గురుచరణ్‌సింగ్ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కార్మిక నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు రేశం మల్లేష్, సిరిగిరి శ్యామ్, నేత శ్రీనివాస్, భిక్షపతి, కల్వ గోపి, జావేద్‌ఖాన్, గురుదీప్‌సింగ్, ఎర్రం శేఖర్ తదితరులు ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఆయన మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

గుర్తుతెలియని మృతదేహం



మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

కాచిగూడ: ఆర్ట్స్ కాలేజ్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై గుర్తుతెలియని వ్యక్తి (55) మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి పోలీసులు తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్‌ఎస్‌కు మెజార్టీ ఖాయం: ఎమ్మెల్యే

అంబర్‌పేట: పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి అంబర్‌పేటలో మెజార్టీ ఖాయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్‌లోని తిరుమలనగర్‌లో పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్‌కుమార్, ఇతర నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, తను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తిరుమలనగర్‌లో కాలేరు, దాసోజు ప్రచారం

గెలిచి చరిత్ర సృష్టిస్తా: పద్మారావుగౌడ్

చిక్కడపల్లి: 'సికింద్రాబాద్ ఎంపీ స్థానం నాదే, గెలిచి చరిత్ర సృష్టిస్తా'అని బీఆర్‌ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావుగౌడ్(పజ్జన్న) అన్నారు. గురువారం గాంధీనగర్‌లోని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తనవంతుగా నలభై ఏళ్లు కృషి చేస్తున్నానని చెప్పారు. తనను ప్రజలు అభిమానంతో పజ్జన్న అని పిలుస్తారన్నారు. ఈ లోక్‌సభ నియోజవర్గంలోని మిగతా నలుగురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు తనతో కలిసి ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యే ఉండే తనకు అధిష్ఠానం ఎంపీ టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లడం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు అలవాటు అని ధ్వజమెత్తారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, యువనేత ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్‌లో పద్మారావుగౌడ్ విస్తృత ప్రచారం

ముషీరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఖచ్చితంగా గెలిచి తీరుతానని బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం అడిక్‌మెట్ డివిజన్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అడిక్‌మెట్, వడ్డెర బస్తీ, అంజయ్యనగర్, రాంనగర్ గుండు తదితర ప్రాంతాల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముషీరాబాద్ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, కార్మిక నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠా జైసింహలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా ముషీరాబాద్ డివిజన్‌లోని భారత్ సేవా సమాజ్, శివాలయం చౌరస్తా, భరత్‌నగర్‌లోనూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాలలో బీఆర్‌ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కొండపల్లి మాధవ్, శ్యామ్‌సుందర్, ఖదీర్, ఆకారం శ్రీనివాస్, సుధాకర్‌గుప్తా, వల్లాల శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, సాయిప్రసన్న, ఆకుల అరుణ్‌కుమార్, టి.సోమన్, సంగిశెట్టి రాజ్‌కుమార్, జి.రాజు, పూసగోరఖ్‌నాథ్, బీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న పద్మారావు, ఎమ్మెల్యే గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, ముఠా జైసింహ

కాంగ్రెస్ పేదల పక్షపాతి



బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్ నేతల ప్రచారం

అంబర్‌పేట: పార్లమెంటు ఎన్నికల్లో అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఓట్లు సాధిస్తుందని ఆపార్టీ ఖైరతాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శంభుల ఉషాశ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని, పార్లమెంటు ఎన్నికల్లో ఓటేస్తే మరింతా పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంభుల శ్రీకాంత్‌గౌడ్, రాజేశ్వరరావు, గడ్డం శ్రీధర్‌గౌడ్, కోటం అనిల్‌కుమార్, పి.వెంకటేష్‌గౌడ్, ప్రభాకర్, రావుల సుధాకర్, శ్రీసుధాకర్, కిషోర్, శశిగౌడ్, కిరణ్ పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

ముషీరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడ్డం నవీన్ రాంనగర్ డివిజన్‌లోని హరినగర్, అంబేడ్కర్‌నగర్, కృష్ణానగర్ ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుక ఎల్లయ్యమాదిగ, తాండ్ర మురళిమాదిగ, మహేష్‌కుమార్, ఇల్లెందుల ఎల్లయ్య, దశరథ్, రోషన్, బీజేపీ రాంనగర్ డివిజన్ నాయకులు జగ్రిపోతుల చంద్రహాస్, జి.వెంకటేష్, మీసాల విఠల్, నందగిరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్, బీజేపీ కార్యకర్తల ప్రచారం

మహిళాసంక్షేమానికి మోదీ కృషి

చిక్కడపల్లి: ప్రధాని నరేంద్రమోదీ మహిళా సంక్షేమానికి కృషిచేశారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గీతామూర్తి అన్నారు. గురువారం సాయంత్రం డివిజన్‌లో సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి మద్దతుగా నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, సికింద్రాబాద్ సంయుక్త కన్వీనర్ వినయ్‌కుమార్, నేతలు రమేష్‌రామ్, రత్నసాయిచంద్ పాల్గొన్నారు.

వంశీకృష్ణకు పురస్కారం

ముషీరాబాద్: 'సెల్యూట్ తిరంగా'నగర ప్రధాన కార్యదర్శి, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప వంశీకృష్ణకు స్వర్ణ నంది పురస్కారం దక్కింది. ముషీరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, ఆదర్శ కళా నిలయం వ్యవస్థాపకుడు ప్రముఖ జర్నలిస్టు, రచయిత, దర్శకుడు చీర్ల ప్రకాష్ అవార్డును ప్రదానం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న వంశీకృష్ణను పలువురు అభినందించారు.

పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం: కాలేరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్

కాచిగూడ: సికింద్రాబాద్ పార్లమెంట్‌లో పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నింబోలిఅడ్డలోని ఏకే భవన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్, ప్రధానకార్యదర్శి కె.సదానంద్, ఇంచార్జ్ డాక్టర్ బద్దుల ఓంప్రకాష్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, బబ్బులు సింగ్, మహేష్, రాకేష్, ఎస్.శ్రీశైలం, ఎస్. మహేందర్, సతీష్, ఎస్. శాంతి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

5న మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఈ నెల 5న మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నేతలు లింగిశెట్టి హనుమంతరావు, కొండూరు వినోద్‌కుమార్, బిఆర్ జితేంతదర్, కట్టెల సుభాష్, ఆనంద్, రవీందర్, పాల్గొన్నారు.

గురువుకు సన్మానం



నల్లకుంట: శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సంగీతంలో శిక్షణ పొందుతున్న కాలిఫోర్నియాకు చెందిన విద్యార్థి ధ్రువ కుటుంబసభ్యులు ఆ విద్యాలయం ప్రిన్సిపాల్, పంచశత వీణా గానరత్న పోపూరి శ్రీనివాసశర్మను సత్కరించారు. హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా గురువారం వారు నల్లకుంట శివం సిండికేట్ బ్యాంక్ సమీపంలోని ఆ విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం శ్రీనివాసశర్మతో కలిసి అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో సంగీత ఉపాధ్యాయులు తేజస్విని, యశస్విని, విద్యార్థులు హిరణ్య పాల్గొన్నారు.

సన్మానం

చిక్కడపల్లి: ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్-1 చైర్మన్ జీవీ సుబ్రహ్మణ్యం పదవీవిరమణ సందర్భంగా గురువారం ఆయనతోపాటు కుటుంబసభ్యులను బార్ అసోసిషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ ఆధ్వర్యంలో సన్మానించారు. వృత్తిధర్మానికి కట్టుబడి ఆయన తీర్పులు ఇచ్చారని బార్ అసోసిషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాంరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.మధుసూదన్, ఉపాధ్యక్షులు వై.రంజిత్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డి, సీహెచ్ ప్రతాప్‌లింగం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డి.విలాస్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి



చిక్కడపల్లి: దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ సబర్మతినగర్ ప్రధానరహదారిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పోర్లింగ్ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎ.వినయ్‌కుమార్, ఉమేష్, అశోక్‌యాదవ్, రహమత్ అలీ, ఆనంద్‌రావు, విజయలక్ష్మి, అనిత, సంధ్యారాణి పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే 6 గ్యారంటీలు

చిక్కడపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెనడీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గురువారం సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలేన్‌లో అభిషేక్ కెన్నడీ, గుర్రం చంద్రకళ శంకర్ ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నేతలు గుర్రం శంకర్, జయేందర్‌బాబు, మారిశెట్టినర్సింగరావు, గుర్రం చంద్రకళ పాల్గొన్నారు.

నియామకం

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ మీడియా సెల్ ఇన్‌చార్జీగా సీనియర్ నేత బిజ్జ కనకేష్ కుమార్ నియమితులయ్యారు. ఆయనకు గురువారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నేతలు చర్ల గోపాల్‌రెడ్డిలు నియామకపత్రాన్ని అందజేశారు.